శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## గ్రామీణ క్రీడల్ని ప్రోత్సహించడం ఎంతైనా అవసరం



**బిట్రగుంట, జులై 3 ప్రభాతవార్త** పండుగలు, పర్వదినాలలో గ్రామీణ క్రీడల్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా వుందని రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్‌రావు యాదవ్ చెప్పారు. బోగోలు మండలం పాతబిట్రగుంటలోని శ్రీ షిర్డీ శేషసాయి మందిరం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఎద్దుల బండలాగుడు పోటీల్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ క్రీడలు కనుమరుగవుతున్న రోజుల్లో ఇలాంటి వాటిని పండుగులు, పర్వదినాలలో ప్రోత్సహించడం ఎంతైనా శుభపరిణామమన్నారు. ఎద్దుల బండలాగుడు పోటీలలో పలు గ్రామాల నుంచి రైతులు తీసుకొచ్చి వాటిని పోటీలలో నిలబెట్టడం పండుగ వాతావరణం తలపిస్తుందన్నారు. అంతకుముందు ఆయన శ్రీ షిర్డీ శేషసాయి మందిరాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వమించారు. అనంతరం పాతబిట్రగుంట వంటేరు చినబాబుల్‌రెడ్డి ఉన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన పరుసు హేమంత్, కాకు రుచితలకు ప్రోత్సాహక బహుమతులుగా 5 వేల రూపాయల చొప్పున వారి తల్లిదండ్రులకు అందజేశారు. అలాగే ఎద్దుల బండలాగుడు పోటీలలో విజేతలకు ఆయన నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఆయన వెంట కావలి మాజీ ఎయంసి చైర్మన్ దేవరాల సుబ్రమణ్యం, కావలి, బోగోలు వైసిపి నేతలు, పలువురు బియంఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## వైభవంగా ఆర్వేటమ్మ గ్రామోత్సవం

**కోవూరు, జూలై 3 ప్రభాతవార్త :** కోవూరు మండలం వేగూరు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ఆర్వేటమ్మ జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా ముగిశాయి. ఈ సందర్భంగా అమ్మవారి గ్రామోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామదేవత ఆర్వేటమ్మ, ఆంజనేయస్వామి, తదితర విగ్రహాలను పూలమండపంలో ఏర్పాటు చేసి వేగూరు పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ క్యాటరింగ్ అదినేత చంద్రశేఖర్, ఎస్ఏఎం క్యాటరింగ్ అధినేత మహేష్, పవిత్ర క్యాటరింగ్ అధినేత పెంచలయ్య, జనార్ధన్, ఉదయ్, సుధాకర్, తదితరులు ఉన్నారు.



## ఆత్మహత్య చేసుకున్న యువకుడి కుటుంబానికి అండగా ఉంటాం



**రాపూరు, జూలై03ప్రభాతవార్త** ఇటీవల సైదాపురం పోలీస్ స్టేషన్‌లో ఆత్మహత్యాయత్నం చేసుకోని తిరుపతి స్విమ్సులో మరణించిన వంగపాటి అకాష్ కుటుంబానికి అండగా వుండి ఈ కుటుంబానికి న్యాయం జరిగే వరకు అండగా వుండి వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ యం.విక్టర్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఆయన రాపూరు మండలంలోని జోరేపల్లి పంచాయితీ పరిధిలోని అక్కమాంబాపురంలోని మృతుని నివాసానికి సోమవారం చేరుకోని మృతుని కుటుంబ సభ్యులను విచారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఒక కేసు నిమిత్తం సైదాపురం పోలీస్ స్టేషన్‌కు అకాష్‌ను తీసుకువెల్లగా అక్కడ అకాష్ పురుగుమందు తాగి ఆత్మహత్యచేసుకోని తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రిలో మరణించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన అకాష్ తల్లితండ్రులు అంకయ్య, సుజాతలను పరమార్శించి వారికి ధైర్యం చేప్పారు. మీ కుటుంబానికి ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా అదుకోవడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ పరంగా మృతుని కుటుంబానికి అందవలసిన నష్టపరిహారం వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎస్సి,ఎస్టీ,బీసి,మైనారిటీ వర్గాల అభ్యున్నతికి రాష్ట ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఎస్సి ప్రజలు ఎదుర్కోంటున్న సమస్యల పరిష్కారానికి ఎస్సీ కమీషన్ పనిచేస్తున్నట్లు తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ కుల,మత,వర్గ వివక్షత లేకుండా అందరికి సామాజిక న్యాయం అందజేసినట్లు తెలిపారు. ఎస్సి,ఎస్టి వర్గాల ప్రజలకు రాజ్యాంగ హక్కులు అమలు చేసే దిశగా రాష్ట ప్రభుత్వం పనిచేస్తున్ననట్లు ఎస్సీ కమీషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ తెలిపారు. ఈయన వెంట నెల్లూరు ఆర్డీఓ మలోలా, సోషల్ వేల్పేర్ డిడి రమేష్, డిఎస్పీలు కోటిరెడ్డి, వెంకటరమణ,తహశిల్దార్ సుభాషిణి, పోదలకూరు ఎ.ఎస్.డబ్యూ.ఓ నరసింహా రెడ్డి,రాపూరు సిఐ కోటేశ్వర రావు, పలు దళిత సంఘాల నాయకులు పాల్గోన్నారు.

## రాష్ట్ర చరిత్రలో నిలిచేలా స్వాగతం పలుకుతాం

**నెల్లూరు జూలై 3, ప్రభాతవార్త–వైద్యం** నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు ఘనస్వాగతం పలికేందుకు టీడీపీ మాజీమంత్రి, నగర ఇన్‌చార్జ్ పొంగూరు నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి సారధ్యంలో నారా లోకేష్‌కు హెలికాప్టర్ ద్వారా పూలవర్షం కురిపిస్తూ స్వాగతం పలుకుతామని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిది కువ్వారపు బాలాజీ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ రోబోటిక్స్, 100మందితో వేదపండితులు, కేరళ బ్యాండ్, మంగవాయిద్యాలతో స్వాగతం పలుకుతామన్నారు. చరిత్రలో కనివినీ ఎరుగని విధంగా హైదరాబాద్ బ్యాండ్, బాంబే భారాత్, నాశిక్ బ్యాండ్, తమిళనాడు బ్యాండ్, కర్ణాటక కొమ్ములాట, సేలం బ్యాండ్, తెలంగాణ కొమ్ముకోయలు, తెలంగాణ మహిళా పలకలు, బోనాల కోలాటాలు, డీజేలతో లోకేష్‌కు స్వాగతం పలుకుతామన్నారు. విఆర్సీ కూడలి నుండి గాంధీబొమ్మ, ఆత్మకూరు బస్టాండు పప్పులవీది మీదుగా శెట్టిగుంటరోడ్డు, పాత చెక్‌పోస్టు మీదుగా వెంకటేశ్వరపురంలో ఉన్న పాలిటెక్నిక్ దగ్గర వరకు పాదయాత్ర జరుగతుందన్నారు. ఎన్టీఆర్, నందమూరి అభిమానులు, నగర ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కువ్వారపు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రశాంత్, జహీర్ పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పథకంలో సిబ్బంది చేతివాటం

**వింజమూరు, జులై 3ప్రభాతవార్త:** వింజమూరులోని ఉపాదిహామీ పథకంలో సిబ్బంది చేతివాటంతో పనిచేసే కూలీలు అన్యాయమై పోతున్నారని సోమవారం వింజమూరు పంచాయతీ పరిధిలోని కూలీలు ఎంపిడిఒ కార్యాలయం ఎదుట ఉపాది హామీ సిబ్బందిని నిలదీశారు. ఉపాదిహామీ పథకంలో జాబ్‌కార్డ్ లేనివారికి , జాబ్‌కార్డ్ ఉండే కూలీలు , మేట్‌లు , ఫీల్డ్ అసిస్టెంట్‌లు బంపర్ ఆఫర్ ఇస్తున్నారు. ఆధార్‌కార్డ్, బ్యాంక్ అకౌంట్ బుక్ , ఫోటో ఉంటే చాలు ఉపాదిహామీ సిబ్బందే వచ్చి జాబ్‌కార్డ్ తయారు చేసి వారానికి 500రూపాయలు ఇచ్చేలా ఒప్పందం చేసుకొని మిగిలిన నగదును ఉపాది సిబ్బందికి ఇచ్చేలా చూస్తారు. వింజమూరు ఎపిఒగా విధులు నిర్వహిస్తున్న అధికారి మెతకవైఖరిని అలుసుగా తీసుకొని ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్‌లు, సీనియర్‌మేట్‌లు వారికి అనుకూలమైన వారికి మస్టర్లు వేసుకొని తద్వారా వచ్చే ఫలితాన్ని పొందుతుండడంతో పనిచేసేవారు నివ్వెరపోతున్నారు. ఒక్కో మేట్ ఐదారు మంది నకిలీ కూలీలను ఏర్పాటు చేసుకున్నట్లు ఆరోపణలున్నాయి. ఈ లోగుట్టు మొత్తం ఉన్నతాధికారులు విచారణ జరిపి పనిచేస్తున్న కూలీలకు న్యాయం జరిగేలా చూడాలని కూలీలు కోరుతున్నారు.



## ఉలవపాడు మామిడి అమెరికా ఎగుమతి విజయవంతం



**ఉలవపాడు, జూలై3, ప్రభాతవార్త** ఉలవపాడు మామిడిపండ్లు ప్రపంచ స్థాయిలో ప్రసిద్ధి గాంచిన విషయం మన అందరికీ తెలిసిన విషయమే కానీ రాను రానూ ప్రాచుర్యం తగ్గుతూ వస్తున్న తరుణంలో మన ఊరి మామిడిపండ్లు ప్రపంచ వ్యాప్తంగా మళ్లీ తీసుకుని వెళ్లి మన ఊరి రైతుల ఆత్మగౌరవాన్ని కాపాడలనే సంకల్పంతో రైతు స్ఫూర్తి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌బాలచంద్ర ముందుకి వచ్చి బ్లాక్ బక్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ ద్వారా ఇన్నోవా ప్యాక్ హౌస్ నుండి అమెరికాలోని న్యూయార్క్ నగరానికి విజయవంతంగా మామిడిపండ్లు పంపించడం జరిగింది.

# కుంభాభిషేకం వేడుకల్లో మంత్రి కాకాణి



**ముత్తుకూరు, జూలై3, ప్రభాతవార్త** ముత్తుకూరు మండలంలోని తాళ్లపూడి పంచాయతీలో సాయిబాబా మందిరం పునరుద్ధరణ పనులను పూర్తి చేసి ఆలయంలో బాబా విగ్రహం ప్రతిష్టాంచారు. ఘనంగా కుంభాభిషేకం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి వ్యవసాయాశాఖామంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ కీర్తిశేషులు దివంగత చంద్రశేఖర్ రెడ్డి హయాంలో బాబా నిర్మాణాన్ని చేపట్టారని ఈ నిర్మాణం మరమ్మత్తులు గురికావడంతో తనయుడైన మెట్ట విష్ణువర్ధన్‌రెడ్డి ఆలయ నిర్మాణ పనులను మహోన్నతంగా చేపట్టి ఈ మహోన్నత కార్యక్రమానికి నన్ను ఆహ్వానించడం చాలా సంతోషంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మెట్ట వింద్యరెడ్డి, మండల ఉపాధ్యక్షులు పోలిరెడ్డి చిన్నపురెడ్డి, ఎంపీపీ గండవరం సుగుణ, పంటపాలెం సర్పంచ్ ఆలపాక సీనయ్య, తిన్నెలపూడి బ్రహ్మానందం, శ్రీధర్‌రెడ్డి, పోలరాజు గుంట సర్పంచ్ హరిక, దూరవారిపాలెం సర్పంచ్ అన్నబత్తిన కృష్ణవేణి, అగ్ని, వల్లూరు సర్పంచ్ ప్రతాప్ , భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలి



**నెల్లూరు కార్పొరేషన్, జూలై3, ప్రభాతవార్త** జగనన్నకు చెబుదాం(స్పందన) అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి, సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ కూర్మనాధ్, డిఆర్ఓ వెంకటనారాయణమ్మతో కలిసి జగనన్నకు చెబుదాం(స్పందన) కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి వినతిపత్రాలు కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కింద స్థాయిలో అధికారులతో సమన్వయం చేసుకుని పరిష్కరించాలన్నారు. ప్రజల నుండి విజ్ఞప్తు లు వచ్చినప్పుడు సకాలంలో విచారణ జరిపే తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జగనన్నకి చెబుదాం కార్యక్రమంలో వచ్చే ప్రజా సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అవసరమైతే వ్యక్తిగతంగా తనిఖీ చేసి సంతృప్తికరంగా పరిష్కార మార్గం చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ విద్యాధరి, జడ్పీ సీఈవో చిరంజీవి, డిఆర్డిఏ, మెప్మా ఐసిడిఎస్ పిడిలు, సాంబశివారెడ్డి, రవీంద్ర ,సౌజన్య, డిఎంహెచ్వో పెంచలయ్య, డిపిఓ సుస్మిత, ఇరిగేషన్ ఎస్ఈ కృష్ణమోహన్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, బిసి సంక్షేమ అధికారి వెంకటయ్య, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ చంద్రశేఖ ర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి నిర్మలాదేవి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంతృప్తికర పరిష్కారాలను అందించండి



**నెల్లూరు కార్పొరేషన్, జూలై3, ప్రభాతవార్త** ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న స్పందన కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులను సంతృప్తికర పరిష్కారాలు అందించాలని, సమస్యలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్‌మర్మత్ అధికారులను ఆదేశించారు. కార్యాలయంలోని ఎ.పి.జె అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన స్పందన వేదికలో కమిషనర్ పాల్గొన్న డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫోన్ కాల్స్‌ను నేరుగా మాట్లాడారు. వివిధ సమస్యలపై వచ్చిన 11ఫిర్యాదులను కమిషనర్ సంబంధిత విభాగం అధికారులకు తెలియజేసి సూచించిన గడువులోపు నాణ్యమైన పరిష్కారం అందించాలని ఆదేశించారు. అనంతరం ప్రజల నుంచి నేరుగా 24అర్జీలను కమిషనర్ స్వీకరించారు. సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని ఆదేశించారు. జగనన్నకు చెబుదాం 1902, స్పందన, ఏ.పి సేవా పోర్టల్‌ను నగరపాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు ప్రతిరోజూ పరిశీలించుకోవాలని, ఫిర్యాదులు పెండింగ్‌లో లేకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. స్పందన వేదికలో అందించే ఫిర్యాదుల సంఖ్యను తగ్గించేందుకు అధికారులంతా సమన్వయంతో పని చేయాలని సూచించారు. అన్ని విభాగాల పనితీరును మెరుగుపరిచేందుకు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని కమిషనర్ సూచించారు. విభాగాల ఉన్నతాధికారులు వారంలో తమకు కేటాయించిన 4సచివాలయాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించాలని, నోటీసు బోర్డుల ద్వారా సమాచారం ప్రజలకు అందేలా పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు.

# గ్రీవెన్స్‌లో బాధితులకు ఎస్పీ భరోసా



**నెల్లూరు క్రైమ్, జూలై 3, ప్రభాతవార్త** నగరంలోని పోలీసు మైదానంలో ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమాన్ని ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వరరెడ్డి నిర్వహించారు. స్పందన కార్యక్రమంలో 99 ఫిర్యాదులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా యువతీ, యువకులు ప్రభుత్వ శాఖలలో ఉద్యోగాలు ఇప్పిస్తానని నగదు వసూళ్లు చేసి మోసం చేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని, వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని, లోతైన దర్యాప్తు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వృద్దాప్యంలోని తల్లిదండ్రులను ఆస్తి కోసం వేదింపులకు గురి చేస్తున్న, జీవనోపాధికి కూడా ఇబ్బందిగా ఉన్నచో మానవతా దృక్పథంతో పరిష్కరించితక్షణం ఉపశమనం కలిగించే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని అధికారులకు తెలిపారు. సూచనలు నమోదు కాబడిన రోడ్డు ప్రమాదాల కేసులలో సాంకేతికత ఆధారంగా అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి గాయపడిన లేదా మరణించిన బాధిత కుటుంబాలకు న్యాయం చేకూర్చేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. కుటుంబ సభ్యులు, బంధువులు ఆస్తి వాటాలు, భూ హక్కుల కోసం మనస్పర్ధలతో పట్టణ గ్రామాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే సున్నిత అంశాలలో న్యాయపరమైన సలహాలు పొంది సత్వర చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రిజిస్టర్ కాబడిన చీటింగ్, దొంగతనాల కేసులలో దర్యాప్తు పూర్తి చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మహిళా వేదింపులు, అధిక కట్నం కోసం వేదించి ఇంటి నుంచిగెంటివేయబడిన కుటుంబ వివాదాలలో తక్షణం స్పందించి పరిష్కారం అందేటట్లు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేసేలా ఆదేశాలు జారీ చేశారు. స్పందనలో ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం, భూ ఆస్తి వివాదాలు, తల్లిదండ్రులను పిల్లల వేదింపులు నమోదైన కేసులలో పురోగతి, నకిలీ పత్రాలు, కుటుంబ కలహాలు, భర్త అత్తారింటి వేదింపులు, ప్రేమ పేరుతో మోసం, ఆన్‌లైన్ సైబర్ మోసాలు, ఇతర వివాదాలు, సమస్యలపై 99 ఫిర్యాదులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనరల్ ఎస్పీ(అడ్మిన్)హిమవతి, ఎస్పీ ఎస్టీసెల్ –2 డీఎస్పీ, ఆర్ డీఎస్పీ, ఎస్‌బీ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ టెక్నాలజీపై ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు




**నెలూ ్లరు, జులై3 ప్రభాతవార్త–విద్య** సోమవారం నగరంలోని స్థానిక నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో డిజిటల్ టెక్నాలజీపై ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి గంగా భవాని పాల్గొని మాట్లాడారు.

దేశంలో ఏ రాష్ట్రంలో అములుకాని ప్రభుత ్వ పాఠశాలల్లో విద్యార్థులకు డిజిటల్ టెకా ్నలజీ ద్వారా విద్యాబొధన అంశానికి నాంది పలికిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదర్శప్రాయుడన్నారు. డిజిటల్ టెక్నాలజీ ద్వారా విద్యాబోధనతో విద్యారంగంలో విప్లవాత్మకమైన, వినూత ్నమైన మార్పులు చోటుచేసుకోనున్నాయన్నారు. గత సంవత్సరంలో బైజూస్ ట్యాబ్స్ ఇవ్వటం ద్వారా ఈ డిజిటల్ శకం ప్రారంభమైందన్నారు.

ఈ ఏడాది ప్రాథమిక పాఠశాలల్లో స్మార్ట్‌టీవీలు, మాధమికోన్నత పాఠశాలల్లో ఇంటర్ ఆక్టివ్ ప్లాట్‌ప్యానెల్స్‌ను ప్రభుత ్వం అందించనుందన్నారు. అనంతరం సమ గ్రశిక్ష ప్రాజెక్టు కోఆరి ్డనేటర్ ఉషారాణి మాట్లాడుతు జిల్లా వ్యాప్తంగా 423 పాఠశాలల్లో 1324 ఐఎఫ్‌బిలు 428స్మార్ట్ టీవీలు మంజూరు అయ్యాయన్నారు. జిల్లాలోని ప్రతి ఉపాధ్యాయునికి డిజిటల్ శిక్షణపై అవగాహన కల్పించేందుకు ఈ శిక్షణా శిబిరాలను ఏరా ్పటు చేయటం జరిగిందన్నారు.

జిల్లావ్యాప్తంగా 7531మంది ఉపాధ్యాయులు ఈ శిక్షణా తరగతులకు ఎంపికైయ్యారని, ఈనెల 15 వ తేదీ వరకు జిల్లాలోని ఏడు ఇంజనీరింగ్ కళాశాలల్లో దశలవారీగా ఈ శిక్షణా కార్యక్రమానలు నిర్వహించనున్నామన్నారు. అందరూ ఈ శిబిరాల్లో పాల్గొని టెకా ్నలజీపై పట్టు పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప విద్యాశాఖ అధికారి లక్ష్మీప్రసన్న, అకడమిక్ మానిటరింగ్ అదికారి జి.సుధీర్‌బాబు, మండల విదా ్యశాఖ అధికారి మురళీదర్ తదితరులు పాల్గొన్నారు.

## స్పందన అర్జీదారులకు భోజన ఏర్పాట్లు అభినందనీయం



**కావలి, జూలై 3 ప్రభాతవార్త:** కావలి ఆర్డీవో కార్యాలయ ఆవరణలో ప్రతి సోమవారం స్పందన అర్జీదారులకు భోజన ఏర్పాట్లు కల్పించడం ఎంతైనా అభినందనీయమని రెడ్డి జనసంక్షేమ సంఘం ప్రతినిధులు తెలిపారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన అర్జీదారులకు రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో మజ్జిగ, భోజన ప్యాకెట్లు, మంచినీటి సీసాలు పంపిణీ చేశారు. కావలి ఆర్డీవో శీనానాయక్ ఆదేశాలతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఎంతైనా ప్రశంసనీయమని రెడ్డి జనసంక్షేమ సంఘం నాయకులు కూరపాటి వెంకట కృష్ణారెడ్డి, బుర్లా రఘుకుమార్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డిలు తెలిపారు.కావలి లేక్‌వ్యూ హోటల్ యజమాని కున్నం వెంకట కృష్ణారెడ్డి ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమం నేడు నిర్వహించినట్లు రెడ్‌క్రాస్ బాధ్యులు హరినారపరెడ్డి తెలిపారు.

## ముగిసిన గురుపూర్ణిమ ఉత్సవాలు



**కోవూరు, జూలై 3ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయి మందిరంలో 21వ గురుపూర్ణిమ సప్తాహ మహోత్సవాలు సోమవారం ముగిశాయి. గురుపూర్ణిమ కావడంతో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అదిక సంఖ్యలో ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జగదీష్‌స్వామి, పద్మనాభస్వామి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలను చేపట్టారు. ఈ సందర్భంగా పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రామలను కన్నులపండువగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కాటంరెడ్డి భారతి జ్ఞాపకార్థం కాటంరెడ్డి కృష్ణారెడ్డి వ్యవహరించారు.. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజింగ్ ట్రస్టీ పచ్చిపాల సుజాత, ఫౌండర్ ట్రస్టీ పచ్చిపాల గోపాల్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, పచ్చిపాల మల్లికార్జునరెడ్డి, ఆలయ వైస్ చైర్మన్ పచ్చిపాల విజయలక్ష్మి, మేనేజర్ వెంకటరమణారెడ్డి, భక్తులు ఉన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**కోవూరు, జూలై 3ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలతో పాటు ఇతర సేవలు యుద్ధప్రాతిపదికన అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేసేలా వలంటీర్లు, గృహ సారధులు, సచివాలయ ఉద్యోగులు సమిష్టి కృషి చేయాలని జేసీఎస్ కన్వీనర్ కె. ప్రసాద అన్నారు. కోవూరు 2,3గ్రామ సచివాలయంలో ఈ కార్యక్రమంపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హత కలిగి ఇప్పటికీ ప్రభుత్వ పథకాలు పొందని వారిని గుర్తించి వారంలోగా వారందరి జాబితాను సిద్ధంగా చేయాలన్నారు ప్రభుత్వం కల్పించిన ఇటువంటి మంచి అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని వారి ముంగిటికే ప్రభుత్వ పథకాలు అందించేలా చొరవ తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వెంకటరమణారెడ్డి, శివకుమార్‌రెడ్డి, పలు సూచనలు చేశారు. ", సచివాలయ కన్వీనర్లు", తదితరులు ఉన్నారు.

## సాయి మందిరంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

**రాపూరు, జూలై03ప్రభాతవార్త:** గురుపౌర్ణమి పర్వదిన వేడుకలను సోమవారం రాపూరులోని సాయిబాబా మందిరంలో ఘనంగా నిర్వహించారు.ఇందులో బాగాంగా ఉదయం స్వామి వారికి అభిషేకం,పూలాంగి సేవ,ప్రత్యేక పూజలు నిర్వహించారు. మద్యాహ్నం స్వామి వారికి హారతి పెద్ద ఎత్తున భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం సాయిబాబాకు ప్రత్యేక పూజలు,భజనలు,పల్లకి సేవ.పవలింపు హారతి, నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను ఆందజేశారు.పెద్ద ఎత్తున భక్తులు ఈ గురుపౌర్ణమి వేడుక లలో పాల్గొని సాయిబాబాను దర్శించుకోని పూజలు నిర్వహించారు.

## వెంకయ్య స్వామి అశ్రమంలో గురుపూజా మహోత్సవాలు

**రాపూరు, జూలై03ప్రభాతవార్త:** మండల కేంద్రమైన రాపూరులోని తిక్కన వాటిక పార్కువద్ద వున్న భగవాన్ వెంకయ్య స్వామి ఆశ్రమంలో సోమవారం గురుపూజా మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో బాగంగా ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించి,పూలాంగి సేవ నిర్వహించారు. అనంతరం మృత్యుంజయ హోమం నిర్వహించారు. మద్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి పూజా భజన కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్బంగా గురువు శ్రీ శింగంశెట్టిగౌరమ్మకు వారి శిష్యబృందం గురుపూజ నిర్వహించారు.

## ప్రజల ఆదరణ చూసి ఓర్వలేకే అసత్య ప్రచారాలు



**వెంకటాచలం, జూలై03 ప్రభాతవార్త:** యువగళం పాదయాత్రకు సర్వేపల్లి నియోజకవర్గంలో కనివని ఎరుగని రీతిలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని లోకేష్‌కు బ్రహ్మరథం పడితే దానిని చూసి ఓర్వలేక వైసిపి నాయకులు ఆసత్య ఆరోపణలు చేయడం దారుణమని మండల టిడిపి ఆధ్యక్షులు కుమ్మరి రాజా యాదవ్ ఆరోపించారు. వెంకటాచలంలోని టిడిపి కార్యలయంలో సోమవారం విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త రాజగోపాల్ రెడ్డిల ఆధ్వర్యంలో నియోజకవర్గం నుండి వేలాదిగా ప్రజలు పాల్గోన్నారన్నారు. వైసిపి అవినితి,అక్రమాలుపై ప్రజలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారని దీంతో యువత అధిక సంఖ్యలో లోకేష్‌కు మద్దతు తెలుపుతు న్నారన్నారు. ఎవ్వరు ఎన్ని అడ్డంకులు,అవరోదాలు కల్పించినా నియోజకవర్గంలో ఒక్క నాయకుడిని కూడా అపలేకపోయారని ఇది వైసిపి నాయకులకు గుణపాఠం అన్నారు. రాబోయే ఎన్నికలలో సర్వేపల్లిలో టిడిపి గెలుపుఖాయమని జోష్యం తెలిపారు. ఈ సమావేశంలో అశోక్ కుమార్,పఠాన్ ఖయ్యం ఖాన్, దాసి చక్రధర్, రమణయ్య, ప్రసాద్ తదితరులున్నారు.

## అల్లూరులో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



**అల్లూరు, జూలై 3 ప్రభాతవార్త:** అల్లూరుపేటలో షిర్డీ సాయిబాబా మందిరంలోని దత్తసాయి మందిరంలో, తూర్పు వీధిలోని సాయిబాబా మందిరంలో సోమవారం గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం సాయిబాబా మందిరాలలో బాబా వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి అనంతరం లక్ష మల్లెమాల పూజను చేశారు. ప్రత్యేక పూలతో అలంకరించిన బాబాని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహించారు.

## పారిశుధ్య కార్మికులకు చెత్తబుట్టలు పంపిణీ



**ఆత్మకూరు, జూలై3ప్రభాతవార్త:** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో చెత్తను సేకరించేందుకు పారిశుధ్య కార్మికలకు సోమవారం మున్సిపల్ కార్యాలయం వద్ద చెత్త బుట్టలను పంపిణీ చేశాఉ. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ గోపవరం వెంకటరమణమ్మ, వైస్ చైర్మెన్ షేక్ సర్దార్, జెసిఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ సి.హెచ్.ఆదిశేషయ్య, పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, సిండికేట్ ఫార్మర్‌సొసైటీ చైర్మెన్ నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, నాయకులు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా వీటిని కార్మికులకు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులను శుభ్రంగా ఉంచేందుకు చెత్తసేకరించే కార్మికులకు వారి పనికి అనువుగా ఉండేలా ఈ చెత్తబుట్టలను పంపిణీ చేశామన్నారు. మున్సిపాల్టీని శుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బల్లి నాగేశ్వరరావ్, ఎఇ ప్రసాద్, ఆర్ఐ ఖాసిం, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## పాఠశాల బంద్‌ను జయప్రదం చేయండి



**వింజమూరు, జూలై3ప్రభాతవార్త:** అఖిలభారత విద్యాపరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 5న రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న పాఠశాలల బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎబివిపి బాగ్‌కన్వీనర్ మణికంఠ తెలిపారు. సోమవారం వింజమూరులోని విశ్వహిందూపరిషత్‌కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎబివిపి పిలుపుమేరకు ఈనెల 5న వింజమూరులో పాఠశాలల బంద్‌ను విజయవంతంగా నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను బలోపేతం చేసి మెగా డిఎస్‌లను నిర్వహించాలని , జిఒ నెంబర్1ని పటిష్టంగా అమలు చేయాలని , రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఆందోళనకు పిలుపునిచ్చారన్నారు. విద్యార్థులు , తల్లిద ండ్రులు, ఉపాధ్యాయులు ప్రభుత్వ, ప్రవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలు సహకరించి బంద్ విజయవంతం చేయాలని ఆయన కోరారు .ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించి నాణ్యమైన విద్యను అందించాలన్నదే ఎబివిపి లక్ష్యమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా డిఎఫ్ఆర్‌సి కమిటీని పటిష్టంగా అమలు చేసి ఫీజు నియంత్రణ చేయాలన్నారు. మెగా డియస్సీ నోటిఫికేషన్‌ను వెంటనే విడుదల చేసి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలన్నారు. సిబి ఎఫ్‌సి ద్వారా జరుగుతున్న ఫీజు దోపిడిని అరికట్టాలన్నారు . ఈకార్యక్రమంలో నగర కార్యదర్శి విష్ణు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, విద్యార్థి సంఘ నాయకులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దివి శివారం



**కందుకూరు, జూలై3,ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,శాసనమండలి సభ్యులు నారా లోకేష్‌బాబు చేపట్టిన యువగళం పాదయాత్రలో లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం.ఈ సందర్భంగా శివరాం మాట్లాడుతూ మీరు చేపట్టిన యువగళం పాదయాత్ర కందుకూరు నియోజకవర్గంలో ఉండే విధంగా చూడాలని లోకేష్‌ను కోరారు. అనంతరం ఈ కార్యక్రమంలో లోకేష్‌తో కలిసి పాదయాత్రలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,కందుకూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దివి శివరాం,కందుకూరు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు దివి సౌభాగ్యమ్మ,నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు బీజేపీ



**కోవూరు, జూలై 3 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ 9 సంవత్సరాల పాలనలో ఆంధ్రరాష్ట్రానికి ఇచ్చిన నిధులను చేపట్టిన పనులను కరపత్రాల రూపంలో గడపగడపకు వెళ్లి ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షుడు రఘురామయ్య తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడు ప్రాంతంలో సోమవారం ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఇళ్లకు నిధులు ఇవ్వడం, అంగన్‌వాడీ కేంద్రాలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అనేక పథకాలను కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రత్యేకంగా ఆడపిల్లల కోసం సుకన్య సమృద్ధి యోజన పథకం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి నగేష్, పెంచల్‌రెడ్డి, పూర్ణచంద్రరావు ఉన్నారు.

## నూతన మండల విద్యాశాఖాధికారిగా బాధ్యతలు స్వీకరించిన ప్రసాదరావు



**ఉలవపాడు, జూలై3,ప్రభాతవార్త:** ఉలవపాడు మండలంలో నూతన మండల విద్యాశాఖాధికారిగా పదవి బాధ్యతలను ఎమ్‌వివి ప్రసాద్‌రావు సోమవారం స్వీకరించారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023-2024 సంవత్సరానికి 100శాతం విద్యార్థుల ఉత్తీర్ణత సాధించటానికి కృషి చేస్తానని అలాగే మండలంలోని ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని అలాగే మండలంలోని ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు.గురు పౌర్ణమి సందర్భంగా మండలంలోని రాజుపాలెం రత్నసాయి మందిరంలో ఘనంగా గురుపూజోత్సవం నిర్వహించారు.భక్తులు వేల సంఖ్యలో పాల్గొన్నారు.భక్తులకుస్వామివారి తీర్థప్రసాదాలు,అన్నదాక కార్యక్రమం నిర్వహించారు.

## అజాద్ రాహుల్‌పై జరిగిన కాల్పులపై నిరసన



**అల్లూరు, జూలై 3 ప్రభాతవార్త:** జైభీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్ రాహుల్‌పై జరిగిన కాల్పులు ఖండిస్తూ సోమవారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అల్లూరు పాతబస్టాండ్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. కాల్పులు జరిపిన వారిని కఠినంగా శిక్షించాలని, ఆజాద్‌కు ప్రాణభయం వున్నందున జెడ్‌ప్లస్ సెక్యూరిటీ కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పొంగులూరు ప్రసాద్,సాల్మన్‌రాజు, పి.శ్రీనివాసులు, యం.నరేంద్ర, టి.సుధాకర్, ఎన్.గిరి, వెంకటేష్, జీవన్, కార్తికేయ, రాఘవులు, ఎస్.కె.అన్వర్‌బాషాలు పాల్గొన్నారు.

## నేడు వరిగొండ నరుకూరుకు మంత్రి కాకాణి రాక

**తోటపల్లిగూడూరు, జూలై 3, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి మంగళవారం మండంలోని వరిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నాడు-నేడు కేంద్ర నూతన భవనానికి భూమి పూజ కార్యక్రమం, ఆ తర్వాత జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా సరుకూరు సచివాలయంలో సర్టిఫికేట్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు సచివాలయ కమిటీ చైర్మన్ తలమంచి సురేంద్రబాబు, ఎంపీడీఓ హేమలత తెలియజేశారు.

## షిర్డిసాయిబాబా సన్నిధిలో గురుపౌర్ణమి వేడుకలు



**కలువాయి జూలై 3 ప్రభాతవార్త:** మండలకేంద్రమైన కలువాయిలోని శ్రీషిర్డిసాయిబాబా సన్నిధి నందు గురుపౌర్ణమి మహోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా వేకోజామునుండి పూజా కార్యక్రమాలను ఆలయ నిర్వాహకులు చలమల ఎల్లారెడ్డి ప్రభావతమ్మ దంపతుల ఆధ్వర్యంలో ఉదయం కాకడాహారతి గ్రామంలోని భక్తులందరి చేతబాబా మూలవిరాట్‌కి పాలాభిషేకం చేయించారు.అనంతరం స్వామి వారికి పంచామృతాభిషేకం ,సహస్రనా మార్చన సాయిభజన కార్యక్రమాలు నిర్వహించగా ఎక్కిరాల భరద్వాజా మాష్టార్ అదే విధంగా విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టర్ ఇ.చెన్నయ్య షిర్డిసాయిబాబా మందిరం నందు గురువు ప్రాముఖ్యతపై ప్రసంగించారు.మద్యహ్నం హారతి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించారు. సాయింత్రం దూపహారతి,భజన కార్యక్రమాలు పల్లకీసేవ,శేజ్ హారతి నిర్వహించారు.అనంతరం స్వామి వారికి గ్రామోత్సవ కార్యక్రమాన్ని, విశేష అలకంరణలో నిర్వహించగా భక్తులు దర్శించుకున్నారు. చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు ,దాతలు పెద్దఎత్తున పాల్గొని సేవ కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## రామచంద్రయ్యయాదవ్ సభను జయప్రదం చేయండి



**కలువాయి జూలై 3 ప్రభాతవార్త:** పొంగనూరు పారిశ్రామిక వేత్త బోడే రామచంద్రయ్యయాదవ్ ఈనెల 7 న చేపట్టబోయే సభను జయప్రదం చేయాలని వెంకటగిరి నియోజకవర్గ "ఆర్‌సివై" టీం సభ్యులు హరినాద్‌యాదవ్ సోమవారం మండలంలోని పర్లకొండగ్రామంలో పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బహుజన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రామచంద్రయ్యయాదవ్ చేపట్టబోయే ప్రజా సింహగర్జన సభకోసం రాష్ట్ర పర్యటనలో బాగంగా ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఈనెల 7 వ తేదిని ఎస్‌సి,ఎస్‌టి బిసి మైనార్టీలతో పెద్దఎత్తున సభను నిర్వహించనున్నారని అన్నారు.బహుజన రాజ్యస్థాపనకొరకు నెల్లూరులో జరగబోయే సభను అందరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిసి,ఎస్‌సి,ఎస్‌టి, సంఘనాయకులు అభిమానులు పాల్గోన్నారు.

## అల్లూరులో జగనన్న ఇళ్ళ పట్టాలు పంపిణీలో ఎంపి, ఎమ్మెల్యే



**అల్లూరు, జూలై 3 ప్రభాతవార్త:** అల్లూరులో జగనన్న ఇళ్ళ పట్టాల పంపిణీ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిలు పాల్గొన్నారు. ముందుగా రాజ వీధిలో వైసిపి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి అనంతరం అల్లూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద జగనన్న ఇళ్ళ పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపి బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్యే ప్రతాప్‌కుమారెడ్డిలు నిర్వహించారు. దయాకర్‌రెడ్డి లేఅవుట్‌లోని ఇళ్ళ పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చంద్రశేఖర్, కమిషనర్ ఫణికుమార్, ఎంపిడివో శ్రీదేవి, ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, వైసిపి మండల కన్వీనర్ దండా కృష్ణారెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు నీలం సాయికుమార్, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, ఉస్మాన్ షరీఫ్, నిమ్మల భాస్కర్, దైవాదీనం, వైసిపి నాయకులు, కార్యకర్తలు, ఇళ్ల స్థలాల లబ్దిదారులు పాల్గొన్నారు.

## యువగళాన్ని జయప్రదం చేయండి



**అల్లూరు, జూలై 3 ప్రభాతవార్త:** అల్లూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం యువగళం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలంటూ తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, యువగళం పరిశీలకులు అల్లూరు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాలేపాటి మాట్లాడుతూ అల్లూరు మండలంలో నారా లోకేష్‌బాబు యువగళం పాదయాత్ర 7వ తేది సాయంత్రం మొదలవుతుందని తెలిపారు. 10వ తేది వరకు కావలి నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర కొనసాగుతుందన్నారు.ఈ పాదయాత్రను టిడిపి నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బీద గిరిధర్, అల్లూరు మండల టిడిపి అధ్యక్షులు బండి శ్రీనివాసులురెడ్డి, బుర్లా కృష్ణారెడ్డి, అలగర రమణయ్య, చెంతాటి రాజశేఖర్‌బాబు, గోళ్ల వెంకటేశ్వర్లు, రామిశెట్టి కృష్ణచైతన్య, ఏగూరు శ్రీనివాసులు, అల్లూరు మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీల్లో బోర్లు ఏర్పాటు చేయాలి



**నెల్లూరు కార్పొరేషన్, జూలై3,ప్రభాతవార్త:** జిల్లాలోని జగనన్న కాలనీల్లో నీటి అవసరాలకు ఇబ్బంది లేకుండా,త్వరితగతిన బోర్లు ఏర్పాటు చేయాలని,నిర్దేశించిన లక్ష్యం మేరకు క్షేత్రస్థాయి లో పనులు జరగాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ పేర్కొన్నారు.సోమవారం సాయంత్రం కలెక్టరేట్ నుంచి ఎంపిడిఓలు,హౌసింగ్ డిఇలు, ఎఇలు ,సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న గృహ నిర్మాణాలకు సంబంధించి నీటిఇబ్బందులు ఉన్న లేఅవుట్లను గుర్తించి బోర్లు ,మెటార్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.విద్యుదీకరణకు సంబంధించిన పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.విద్యుదీకరణకు సంబంధించిన పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు.స్టేజ్ కన్వర్షన్,రుణాల మంజూరు,సిమెంట్ లభ్యత ఉండేలా చూడటం,సొంతంగాఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులతో మాట్లాడుతూ త్వరితగతిన పూర్తయ్యేలయ్యేందుకు సూచనలు చేయడం వంటి విషయాలపై ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.పొదుపు సంఘాల్లో లేని మహిళలను గుర్తించి,వారిని గ్రూపుల్లో కొత్తవారిని చేర్చించి త్వరగా 35వేలు అదనపు రుణాలు అందించాలని మెప్మా,డిఆర్‌డిఏ పీడీలను ఆదేశించారు.జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ మాట్లాడుతూ గృహ నిర్మాణాలలో దశలవారీగాపురోగతఇ వచ్చేలా ప్రత్యేక దృష్టి సారించా లన్నారు.సొంత స్థలాల్లో ఇల్లు మంజూరైన లబ్ధిదారుల్లో ఇంకా నిర్మాణాలలో దశలవారీగా పురోగతఇ వచ్చేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.సొంత స్థలాల్లో ఇళ్లు మంజూరైన లబ్ధిదారుల్లో ఇంకా ఇళ్ల నిర్మాణాలు మొదలుపెట్టని వారు ఇంటి నిర్మాణాలు మొదులుపెట్టేలా చర్యలు చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో కందుకూరు సబ్‌కలెక్టర్ శోభిక,గృహనిర్మాణ ఇంచార్జిపిడి నాగరాజు,డిఆర్డిఓ పిడి సాంబశివారెడ్డి, మెప్మా,డ్వామా పిడిలు రవీంద్ర,వెంకట్రావు,జడ్పీసీఈవో చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



**బిట్రగుంట, జులై 3 ప్రభాతవార్త:** బోగోలు మండలంలో సోమవారం ఘనంగా గురు పౌర్ణమిఉత్సవాల వేడుకలను నిర్వహి ంచారు. మండలంలోని బోగోలు రాజవీధి లోని అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీ షిర్డీ సాయి బాబా మందిరంలో, విశ్వనాధరావుపేట లోని శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో, పాతబిట్రగుంట ద్వారకా నగర్‌లోని శ్రీ షిర్డీ శేషసాయిమందిరంలో ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా శ్రీ సాయినాధునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, సాయి సంకీర్తనలు, భజనలు నిర్వహించి భారీ స్థాయిలో అన్నదానం నిర్వహించారు. అనంతరం గ్రామోత్సవాలు కూడా చేపట్టారు.

## పంచాయతీ రాజ్ ఉన్నతాధికారుల పరిశీలన

**ఇందుకూరుపేట, జూలై 3, ప్రభాతవార్త** : ఇందుకూరుపేటలో సోమవారం పంచాయతీ రాజ్ శాఖ ఉన్నతాధికారులు సచివాలయాలు రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్‌లను సందర్శించి పరిశీలించారు. ఇందులో భాగంగా కొత్తూరు సచివాలయం-2లో పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాల సుబ్బారావు, డిప్యూటీ ఇంజనీర్ గౌతమ్, అసిస్టెంట్ ఇంజనీర్ ఖాదర్ మస్తాన్, సంధాని, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రఘుతో పాటు కోవూరునియోజకవర్గ యువజన విభాగ సభ్యులు కైలాసం శ్రీనివాసులురెడ్డి అధికారులు పాల్గొన్నారు.

## డిప్యూటీ తహాశీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన అఖిలపక్ష రైతులు



**తోటపల్లిగూడూరు, జూలై 3,ప్రభాతవార్త :** మండల తహాశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం నెల్లూరు జిల్లా అఖిల పక్షం రైతు సంఘం జిల్లా కన్వీనర్ గంగపట్నం రమణయ్య ఏపీ రైతు సంఘం కన్వీనర్ షేక్ షాన్వాజ్ఆధ్వర్యంలో కౌలు రైతులు రైతాంగం సమస్యలపై నిరసన వ్యక్తం చేసి తహాశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు తగిన మద్దతు దర ప్రకటించి పార్లమెంట్‌లో చట్టం చేయాలని, అదే విధంగా మద్దతు ధరకు తక్కువగా కొనుగోలు చేసిన వారిపై క్రిమినల్ చర్యలు చేపట్టాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తున్న విధానం ప్రకారం సాగు చేస్తున్న ప్రతి రైతుకు ఎకరాకు రూ.10వేలు పెట్టుబడి సాయం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తలపెట్టిన వ్యవసాయ మీటర్ల విధానాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. భూ యజమానులతో సంబంధం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని కోరారు. కేరళ రాష్ట్రం అమలు చేస్తున్న రుణ విమోచన చట్టాన్ని మన రాష్ట్రంలో అమలు చేయాలని కోరారు. కౌలు రైతులు అన్ని రకాల రుణాలను రూ.2 లక్షల వరకు మాఫీ చేయాలని, వారిని అన్ని విధాల ఆదుకోవాలని కోరారు.గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేసి రైతాంగం వలసలు పోకుండా నిరోధించాలని అన్నారు. ఇందుకోసం రైతులు సంఘటితంగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతులు, అఖిలపక్షం ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా ఆషాడ పౌర్ణమి గరుడసేవ ఉత్సవం



**బిట్రగుంట, జులై 3 ప్రభాతవార్త:** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం ఆషాడ మాస పౌర్ణమి సందర్బంగా శ్రీ ప్రసన్న వెంకటేశ్వరుడు ఆలయ ప్రాంగణంలో గరుడ వాహనంలో ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో మాదిరిగా ప్రతి మాస పౌర్ణమి రోజున గరుడ ఉత్సవాన్ని నిర్వహిస్తుండటం తెలిసిందే. ఈ ఉత్సవ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, ఆలయ కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణ, ధర్మకర్తల మండలి సభ్యులు, ఉభయదాతలు, భక్తులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ మహాసంఘం కార్యవర్గ సమావేశం



**కావలి రూరల్, జులై 3 ప్రభాతవార్త:** బ్రాహ్మణ మహాసంఘం కార్యవర్గ సమావేశం కావలిలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఈ సంఘం అధ్యక్షులు వి.వి.ఎస్.ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ప్రత్యేక అతిధిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోఆపరేటివ్ సొసైటీ మేనేజర్ కాగులను శ్రీనివాసరావు హాజరై సొసైటీ ద్వారా వచ్చే రుణాలు వాటి ప్రయోజనాల గురించి తెలియజేశారు. ప్రత్యేక అతిధులుగా మాజీ కౌన్సిలర్లు కనపర్తి రాజశేఖర్, బిట్రగుంట శివప్రసాద్, శివరమేష్‌లు పాల్గొని ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారిని తెలియజేస్తే కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేసేందుకు కృషి చేస్తామన్నారు. బ్రాహ్మణ మహాసంఘం అధ్యక్షులు పి.వి.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ ఆగస్టు 13వ తేదిన సంఘం వార్షికోత్సవం, డిసెంబరు 10వ తేదిన కార్తీక మాసం వనభోజనాలు జరుగుతాయని తెలిపారు. బ్రాహ్మణుల పార్దీవదేహం వుంచేందుకు స్థలం కేటాయించమని ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిని కోరినట్లు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన కోటేశ్వరరావు దంపతులకు మాజీ కౌన్సిలర్ కనపర్తి రాజశేఖర్ 2 వేల రూపాయల విరాళం అందజేశారు.బ్రాహ్మణ సంఘం తరపున కనపర్తి రాజశేఖర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కోశాధికారి, సభ్యులు పాల్గొన్నారు.

## కుష్ఠు వ్యాధి రహిత సమాజాన్ని నిర్మించాలి



**కావలి రూరల్, జులై 3 ప్రభాతవార్త:** నేటి సమాజంలో కుష్ఠు వ్యాధి రహిత నిర్మాణం కొరకు ప్రజాప్రతినిధులు, అధికారులు, పౌరసంస్థలు నిరంతరం కృషి చేయాలని లోక్‌అదాలత్ సభ్యులు యం.మాలకొండారెడ్డి తెలిపారు. ముసునూరు 16వ వార్డు ఎస్టీ కాలనీలో ఆశాకార్యకర్త నాగమణి ఆధ్వర్యంలో సోమవారం స్పర్శలేని మచ్చలు, ఇతర మచ్చల మీద ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్బంగా కుష్ఠు వ్యాధి నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం మాలకొండారెడ్డి మాట్లాడుతూ శరీరంపై వచ్చే మచ్చలపైన ముఖ్యంగా స్పర్శలేని మచ్చలపైన ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని వైద్య ఆరోగ్య శాఖకు చెందిన డాక్టర్లు, ప్రభుత్వ వైద్య శాలలు, స్థానిక ఎఎన్‌యం, ఆశా వర్కర్ల దృష్టికి తీసుకెళ్లి సేవలు అందుకోవాలన్నారు. శ్రమజీవులు సృష్టికర్తలైన గిరిజనులు వివిధ రకాల వ్యాధులపై అవగాహన పెంచుకొని సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజనులు పాల్గొన్నారు.

## దాడి చేశారని పోలీసులకు ఫిర్యాదు

**ఉదయగిరి జులై 3 ప్రభాతవార్త** ఉదయగిరి మండల పరిధిలోని సంజీవరాజుపల్లిలో అదే గ్రామానికి చెందిన రామాంజనేయులు మద్యం సేవించి సంజీవరాజు అనే వ్యక్తి మీద,వారి బందువులు మీద దాడి చేసినట్లు వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారిని 108 వాహనంలో ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా మెరుగైన వైద్యం కోసం ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు వైద్యులు తెలిపారు. కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## వైభవంగ గురుపౌర్ణమి వేడుకలు



**జలదంకి, జులై3, ప్రభాతవార్త:** జలదంకి మండలంలో గురుపౌర్ణమి వేడుకలు సోమవారం వైభవంగ జరిగాయి. ఈసందర్బంగ పెద్దసంఖ్యలో భక్తులు సాయిబాబా ఆలయాలకు తరలిరావడంతో కిటకిటలాడాయి. ఉదయంనుంచే భక్తుల సందడితో మందిరాలు ఆద్యాత్మిక శోభతో విరాజిల్లాయి. చామదల,బ్రాహ్మణక్రాక గ్రామాలలో నిర్మితమైవున్న సాయినాదుని ప్రత్యేకపూజలు జరిగాయి. గ్రామ సంకీర్తనలు,హోమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మద్యాహ్నవేళ అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. సాయంత్రం సంద్యాహారతులు అనంతరం భజనకార్యక్రమాలు జరిగాయి. చామదలలో ఆలయ నిర్మాణదాతలు,వంటేరు హజరత్‌రెడ్డి, లక్ష్మీనరసారెడ్డి, ఆద్వర్యంలో, బ్రాహ్మణక్రాకలో మేదరమెట్ల శివలీలమ్మ ఆద్వర్యంలో, అలాగే చామదల వడ్డెరవీదిలోని వసిస్టాశ్రమంలో గరుస్వాములు రావూరి సీనయ్య, శ్రీనివాసులు ఆద్వర్యంలో నిర్వహించిన ప్రత్యేకపూజలలో పెద్దసంఖ్యలో మహిళాభక్తులు పాల్గొన్నారు.

## పురుగుమందుతాగి వృద్దుడు మృతి



**వరికుంటపాడు, జులై3, ప్రభాతవార్త:** అనారోగ్య సమస్యలతో పురుగుమందుత్రాగి వృద్దుడు మృతిచెందిన సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. ఎస్.ఐ విజయ్‌శ్రీనివాస్ తెలిపిన వివరాలమేరకు మండలంలోని తూర్పురొంపిదొడ్ల గ్రామానికి చెందిన పత్రి గురుబ్రహ్మం (71)అనే వృద్దుడు అనారోగ్య సమస్య కారణంగ ఆదివారంరాత్రి పురుగులమందు సేవించగ ప్రకాశంజిల్లా పామూరులోని ఓప్రవేటు వైద్యశాలలో చికిత్స పొందుతు మృత్యువాత పడ్డారన్నారు. కుటుంబసభ్యుల ఫిర్యాదుమేరకు కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగ గురుపౌర్ణమి వేడుకలు



**వరికుంటపాడు, జులై3, ప్రభాతవార్త:** గురుపౌర్ణమి సందర్బంగ స్తానిక సాయినాదుని ఆలయంలో ఘనంగ వేడుకలు నిర్వహించారు. ఉదయంనుండి కాగడి హారతిద్రవ్యపంచా మృతాభిషేకం, ప్రత్యేకహోమాలు, మద్యాహ్న హారతి,సంధ్యాహారతులతో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం సాయినాదుని గ్రామోత్సవం కోలాటాలు, భజనలు,మేళతాళాలమద్య వైభవంగ నిర్వహించారు. తరలివచ్చిన భక్తులకు మద్యాహ్న మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉభయకర్తలుగ సుంకర వెంగటాద్రి,సుజన దంపతులు వ్యవహరించారు. ఆలయ కమిటి సభ్యుడు పేరిచర్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేకపూజల్లో కాకర్ల



**వరికుంటపాడు, జులై3, ప్రభాతవార్త:** గురుపౌర్ణమిని పురస్కరించుకొని సేవాకార్యక్రమాలతో ప్రజల మన్ననలను పొందుతున్న తెలుగుదేశంపార్టీ నాయకుడు కాకర్లట్రస్ట్ చైర్మన్ కాకర్ల చైర్మన్ వరికుంటపాడు సాయినాదుని ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన కాకర్లకు ఆలయ ధర్మకర్త సుంకర వెంకటాద్రి ఘనస్వాగతం పలికి సాయినాదుని దర్శనం చేయించి తీర్ధప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటి సభ్యులు కాకర్ల సురేష్‌ను ఘనంగ శాలువ,పూలమాలతో సత్కరించారు. అన్నదాన కార్యక్రమం నిమిత్తం కాకర్ల 20వేల రూపాయలను ఆలయ కమిటి సభ్యులకు అందజేశాడు. ఈకార్యక్రమంలో మాజి ఎం.పి.పి దనికాలబ్రహ్మయ్య,స్తానిక టి.డి.పి నేతలు పొద మాధవ, శివరామిరెడ్డి, మాలకొండయ్య, వెంగళ్‌రావు,తదితరులు పాల్గొన్నారు.

## కలిగిరిలో సాయిబాబాకు పూజలు



**కలిగిరి, జూలై03, ప్రభాతవార్త;** గురుపౌర్ణమి వేడుకలు కలిగిరి మండలంలో ఘనంగా జరిగాయి. సోమవారం గురుపౌర్ణమి సందర్బంగా కలిగిరిలో వెలసిన శ్రీ శిరిడీసాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురుపౌర్ణమి పురస్కరించుకొని కలిగిరి బాబా మందిరంలో మూడురోజులపాటు అత్యంత వైభవంగా వేడుకలు జరుగుతున్నాయి. ఇందులో బాగంగా రెండవ రోజైన సోమవారం బాబామందిరంలో ఉదయంపుండి పాలాబిక్షేకం, పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం బక్తులకు హారతి, తీర్ధ ప్రసాదాలు అందజేశారు. మద్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. సాయంత్రం పూజాకార్యక్రమాల అనంతరం బాబాసన్నిదిలో కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్బంగా గుడిపెద్దలు, పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఆలయ వ్యవస్థాపకులకు ఘన సన్మానం




**కోవూరు, జులై 3 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయి మందిరంలో వ్యవస్థాపక దంపతులు పచ్చిపాల గోపాల్‌రెడ్డి-సుజాతమ్మ దంపతులను సోమవారం గురుపూర్ణిమ మహోత్సవాన్ని పురస్కరించుకుని ప్రముఖ సాహితీవేత్త కవి డాక్టర్ కసిరెడ్డి వెంకటపతిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, విజయలక్ష్మి, మల్లికార్జున్‌రెడ్డి, డాక్టర్ మన్మోహన్‌రెడ్డి, మేనేజర్ వెంకటరమణారెడ్డి, రుత్వికులు శేఖర్‌స్వామి, జగదీష్ స్వామి, తదితరులు ఉన్నారు.

## శివాలయంలో రాజదుర్గాదేవికి శాఖాంబరి అలంకారం



**కావలి. జులై 3 ప్రభాతవార్త:** కావలి శివాలయం ప్రాంగణంలో వేంచేసి వున్న శ్రీ రాజదుర్గాదేవి అమ్మవారికి సోమవారం శాఖాంబరి అలంకారాన్ని నిర్వహించారు. కావలి శివాలయం అనువంశిక అర్చకులు ఎ.ఆర్.ఎస్.శశిధర్‌గురుకుల్ వివిధ రకాల కూరగాయలతో రాజదుర్గాదేవికి,ఉత్సవమూర్తికి ప్రత్యేకంగా అలంకరించారు. విశేష పూజలు నిర్వహించారు. శాఖాంబరి అలంకారాన్ని భక్తులు దర్శించుకొని తరించారు. శాఖాంబరి అలంకార విశిష్టతను ఆలయ అనువంశిక అర్చకులు ఎ.ఆర్.శశిధర్‌గురుకుల్ భక్తులకు తెలియజేశారు.

## తాగునీటి మోటార్‌ను ప్రారంభించిన చైర్‌పర్సన్ సుప్రజ



**బుచ్చి,జులై 3 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీలోని 16 వార్డు కోదండరామపురం నందు నూతనంగా త్రాగు నీటి కొరకు ఏర్పాటు చేసినటువంటి మంచి నీటి మోటార్‌ను మున్సిఫల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ మురళీ ప్రారంభించారు. ఈ సందర్బంగా చైర్‌పర్సన్ మాట్లాడుతు స్దానికంగా ఉండే ప్రజలంతా మంచినీటి కొరత ఉందని తమ ఏరియా కౌన్సిలర్ ప్రమీలమ్మకు తెలియజేయడం జరిగిందని ఆమె తెలిపారు. వెంటనే ప్రమీలమ్మ మా దృష్టికి కమీషనర్ దృష్టికి తీసుకొని రాగా మేము వెంటనే ఆవిషయాన్ని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకు మార్‌రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళి 15వ ఆర్దిక సంఘం నిదులతో మంచినీటి మోటార్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో 11 వ వార్డు కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ, పంచాయితీ సెక్రటరీ కృపాకరం, మున్సిపల్ సిబ్బంది,స్దానికులు పాల్గోన్నారు.

## వైభవంగా సాయిబాబా గ్రామోత్సవం



**ఉదయగిరి జులై 3 ప్రభాతవార్త** ఉదయగరి పట్టణంలో బిసి కాలనీ నందు నేర్మించిన సాయినాధుని ఆలయంలో గురుపూర్ణమి సందర్బంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వ హించారు. ఈకార్యక్రమానికి ఉదయగిరి చుట్టుపక్కల గ్రా మాల నుండి సాయినాధుని భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఆలయ ధర్మకర్తలు సాయినాధుని పూల వాహనంపై ప్రత్యేకంగా ఊరే గించారు. ఈకార్యక్రమంలో భాగంగా వా హనం వెంట ఉదయగిరి పురవీదులలో ప్రత్యేక కోలా టం,ప్రదర్శనలు నిర్వహించారు. స్వామి వారి గ్రామోత్స వాన్ని తిలకించి ప్రజలు పరవశించారు.

## కూరగాయల ధరలను వెంటనే అదుపు చేయాలి



**కావలి, జులై 3 ప్రభాతవార్త** పేద,మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో లేకుండా విపరీతంగా పెరిగిపోయిన కూరగాయల ధరలను వెంటనే అదుపు చేయాలని సిపియం పార్టీ నేతలు డిమాండ్ చేశారు. సోమవారం కావలి రైతు బజారుని సిపియం నాయకులు సందర్శించి కూరగాయల ధరలను అడిగి తెలుసుకున్నారు. ఎస్టేట్ అధికారి బి.స్వరూపను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపియం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, సిపియం నాయకులు వై.కృష్ణమోహన్, బి.మధుసూదన్‌రావు, సిఐటియు నేత టి.రత్నం, డివైఎఫ్ఐ నేత మదన్‌లు మాట్లాడారు. కూరగాయల ధరలు ఇటీవల బాగా పెరిగిపోయాయన్నారు. టామాటా కిలో 96 రూపాయలు, పచ్చిమిర్చి వంద రూపాయలు, బీన్స్ చిక్కుళ్లు వంద రూపాయలు, చిక్కుళ్లు 90 రూపాయలు, బీరకాయలు 70 రూపాయలు అమ్ముతున్నారన్నారు. ప్రజలు వీటిని కొని తినలేని పరిస్థితులలో వున్నారన్నారు. ధరలను అదుపు చేయడంలో పాలకులు, అధికారులు ఘోరంగా వైఫల్యం చెందారని దుయ్యబట్టారు. కావలి రైతు బజారులో ఒక్క శనివారం రోజు సబ్సిడీ కింద కిలో 50 రూపాయలకు టమాటాలు ఇచ్చి చేతులు దులుపుకోవడం అన్యాయమన్నారు. ఇప్పటికే అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఇటువంటి తరుణంలో కూరగాయల ధరలు అదుపుచేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. పెరిగిన కూరగాయల ధరలను వెంటనే అదుపు చేయాలని డిమాండ్ చేశారు. సబ్సిడీ ధరకు ప్రతి రోజు కూరగాయలు పంపిణీ చేయాలని కోరారు. రానున్న ఎన్నికల్లో ఈ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరికలు చేశారు.

## ఉన్నత స్థాయికి విద్యార్థినులు ఎదగాలి



**కోవూరు, జులై 3 ప్రభాతవార్త:** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సోమవారం పాఠశాలలో విద్యానభ్యసిస్తున్న 1000 మంది విద్యార్థినులకు రామనాథమ్మ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ రాధాకృష్ణారెడ్డి మనుమరాలు బెంగుళూరులో బీబీఏ చదువుతున్న ఐషిత బిస్కెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐషిత మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. భవిష్యత్తులో ఈ పాఠశాల నుంచే విద్యార్థులు ఐపీఎస్, ఐఏఎస్ స్థాయికి కూడా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ పాఠశాలను తమ ట్రస్టు ద్వారా మరింత అభివృద్ధి పథంలో పయనింపజేయడమే కాకుండా రాష్ట్రస్థాయిలో ఒక మంచి పేరు వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, తదితరులు ఉన్నారు.

## శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి




కోవూరు, జూలై 3 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విద్యావ్యవస్థలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన , నాణ్యమైన విద్యను అందించడంలో భాగంగా ప్రభుత్వ ఉపాధ్యాయులందరికీ ఈ నెల 3వ తేది నుంచి 15వ తేది వరకు 6 విడతల శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభించడం జరిగిందని శిక్షణ కోఆర్డినేటర్ దామరమడుగు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ తెలిపారు. కళాశాలలో సోమావరం ఏరానపటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా డిజిటల్ విద్యను ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశపెట్టడం కోసం అత్యంత ఆధునికమైన స్మార్ట్ టీవీలు తరగతి గదుల్లో ఏర్పాటు చేయడం జరిగిందని, దీనిని సంబంధించి శిక్షణను ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చి మండల విద్యాశాఖ అధికారి దిలీప్‌కుమార్, నోడల్ ఆఫీసర్ పి. బాబు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్‌కుమార్, తదితరులు ఉన్నారు.

## ఘరానా దొంగలు కటకటాల వెనక్కి



**నెల్లూరు క్రైమ్, జూలై 3, ప్రభాతవార్త** నెల్లూరు నగరంతో పాటు తిరుపతి జిల్లాలో పలు దొంగతనాలు చేసి తప్పించుకు తిరుగుతున్న ఇద్దరు నిందితులను వేదాయపాలెం పోలీసులు అరెస్టు చేసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర డీఎస్పీ పి.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ షేక్ ఖలీల్ అలియాస్ అబ్బుపై వేదాయపాలెం పోలీసు స్టేషన్‌లో రౌడీ షీట్ నమోదైంది. కొండరాజు సురేష్ ఇద్దరు కలిసి వేదాయపాలెం పోలీసు స్టేషన్ పరిధిలో 5 దొంగతనాలు, సంతపేట పోలీసు స్టేషన్ పరిధిలో ఒకటి, తిరుపతి జిల్లా చిట్టమూరు పోలీసు స్టేషన్ పరిధిలో ఒకటి, తిరుపతి పోలీసు స్టేషన్ పరిధిలో ఒక దొంగతనం చేసినట్లుగా పోలీసులు విచారణలో వెల్లడైందని తెలిపారు. వేదాయపాలెం పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన దొంగతనాలపై జిల్లా ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు నగర డీఎస్పీ పి.శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటనారాయణ పోలీసు బృందం ఏర్పాటు చేసి విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టి వేదాయపాలెం పోలీసులు సోమవారం నాడు వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా పై ఇద్దరు నేరస్తులు తాము దొంగిలించిన పల్సర్ బైక్‌లో వస్తున్నట్లు వారు చెప్పిన సమాధానం పొంతన లేకపోవడంతో వారిని అరెస్టు చేసి విచారణ చేయగా వారు దొంగిలించిన బంగారు ఆభరణాలతో పాటు క్యూలెడ్ టీవీ, 7 వాహణాలు కూడా స్వాధీనం చేస్తున్నట్లు వాటి విలువ సుమారు ప్రస్తుతం మార్కెట్లో 12 లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో ప్రతిభ చూపిన వేదాయపాలెం పోలీసు స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, ఏఎస్సై ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ సుబ్బారావు, కానిస్టేబుల్ గోపాల్, మహేష్, మస్తాన్, నాగరాజు, చినబాబు, శ్రీనివాసులను నగర డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించి వారికి రివార్డు అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

## నిర్మాణాలు మరింత వేగవంతం కావాలి



**కోవూరు, జూలై 3 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని జగనన్న కాలనీలో జరుగుతున్న గృహ నిర్మాణ పనులు మరింత వేగవంతం కావాలని గృహ నిర్మాణ శాఖ డీఈ దయాకర్ పేర్కొన్నారు. కోవూరు మండలం నందలగుంట లేఅవుట్‌లో జరుగుతున్న నిర్మాణ పనులను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపట్టే పనుల్లో ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్‌స్పెక్టర్లు , సచివాలయ ఉద్యోగులు లబ్దిదారుల్లో మరింత అవగాహన పెంచేలా చూడాలన్నారు. గృహ నిర్మాణ శాఖ ఏఈ మాధవయ్య తదితరులు ఉన్నారు.

## పాదయాత్రకు అపూర్వ స్పందన కార్యకర్తల కృషే

**నెల్లూరు జూలై 3, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు రూరల్ నియోజకవర్గ నేతలు, కార్యకర్తలు సమిష్టి కృషితోనే లోకేష్ యువగళం పాదయాత్రకు అపూర్వ స్పందన లభించిందని నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రసంశించారు. రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం టీడీపీ నేతలు, కార్యకర్తలతో శ్రీధర్‌రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకుపల్లి గ్రామం నుండి అనిల్ గార్డెన్స్ వరకు వేలాదిమంది పాదయాత్రలో పాలుపంచుకున్నారని టీడీపీ వైపు ప్రతి ఒక్కరి చూస్తున్నారనేదానికి ఇదే నిదర్శనమన్నారు. ప్రతి ఒక్కరు సమన్వయంతో ఇచ్చిన బాధ్యతలను నెరవేర్చారని ఆయన కొనియాడారు. 2024 ఎన్నికల్లో రూరల్‌లో టీడీపీ జెండా రెపరెపలాడటం ఖాయమని కోటంరెడ్డి అన్నారు. ఇదే స్ఫూర్తితో నేతలు, కార్యకర్తలు రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తున్నారని, వీడ్కోలు కార్యక్రమం కూడా అద్భుతంగా ఉండే విధంగా రూపొందించామన్నారు. విఆర్సీ సెంటర్లో నిర్వహించే బహిరంగ సభలో పెద్దఎత్తున భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పఠాన్ సాబిర్‌ఖాన్, తాటి వెంకటేశ్వర్లులు పాల్గొన్నారు.

## కోవూరులో తెలుగుదేశం త్వరలో ఖాళీ



**కోవూరు, జూలై 3 ప్రభాతవార్త :** భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పయనింపజేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వైపు అన్ని పార్టీలు చూస్తున్నాయని, రాష్ట్రంలో త్వరలో తెలుగుదేశం పార్టీ ఖాళీ కావడం ఖాయమని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కోవూరులోని సర్ణాంధ్ర రోడ్డులో ఉన్న కోవూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు బెల్లంకొండ విజయ్‌కుమార్ టీడీపీకి రాజీనామా చేసి కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి సమక్షంలో సోమవారం వైసీపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాలు ఉమ్మడి రాష్ట్రంలోనూ, ఐదు సంవత్సరాలు ఆంధ్రలోనూ ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబుకు పూర్తిగా మతి భ్రమించిందన్నారు. నిద్ర లేచింది మొదలుకుని పడుకునే వరకు జగన్‌మోహన్‌రెడ్డి నామస్మరణే తప్ప మరేదీ లేదన్నారు. ఈ రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ఉండబోతున్నారని, ఇదివరకే ప్రజలు ఈ విషయాన్ని తీర్మానించారన్నారు. త్వరలో కోవూరు తెలుగుదేశం పూర్తిగా ఖాళీ అయ్యే పరిస్థితి వస్తుందని, ఇప్పటికే అనేక మంది టీడీపీ నేతలు తమ పార్టీలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని, అయితే ఆయా గ్రామాలకు సంబంధించిన తమ నాయకులతో చర్చించి వారందరినీ పార్టీలోకి ఆహ్వానిస్తామన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో వైసీపీ విజయఢంకా మోగించడం ఖాయమనిధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన విజయ్‌కుమార్, వారి తండ్రి బాబురావు, వారి సోదరులను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. యువగళం పాదయాత్రకు మనుషులు లేక పక్క ప్రాంతాల నుంచి తోలుకునే పరిస్థితి ఆ పార్టీకి వచ్చిందన్నారు. తెలుగుదేశం పార్టీ మునిగిపోయే నావా అని, ఇప్పటికే అనేక మంది పార్టీ నాయకులు గుర్తించారని, త్వరలో ఆ పార్టీ నుంచి వలసలు రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ వైసీపీ పార్టీలో చేరిన వారికి పార్టీలో అందరితో కలిసి పోయి ముందుకు సాగుతామన్నారు. విజయ్‌కుమార్ చురుకైన నాయకుడని, పార్టీలో అందరినీ కలుపుకుని ముందుకు పోతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర బొందిలి సంఘం కార్పొరేషన్ చైర్మన్ కిషోర్‌సింగ్, డీఎల్‌డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, అత్తిపల్లి అనూప్‌రెడ్డి మండల సచివాలయ కన్వీనర్ ప్రసాద్,కోవూరు సర్పంచ్ విజయ, పడుగుపాడు ఉప సర్పంచ్ అహ్మద్, పార్టీ నేతలు జుబేర్ బాషా, విజయసేనారెడ్డి, ెగంగవరం సర్పంచ్ లక్ష్మీకుమారి, శ్రీనివాసులురెడ్డి, వెంకటరమణారెడ్డి, శివకుమార్‌రెడ్డి, రాజగోపాల్, సాయి యశ్వంత్‌రెడ్డి, శివాలయం చైర్మన్ సురేష్, జగదీష్, నాగరాజు, వంశీ, తదితరులు ఉన్నారు. తదితరులు ఉన్నారు.

## ఆకట్టుకున్న కోలాటం



**కోవూరు, జూలై 3 ప్రభాతవార్త :** కోవూరులోని షిరిడీ సాయి మందిరంలో 21వ గురుపూర్ణిమ సప్తాహ మహోతనసవాలు అంగరంగ వైభవంగా సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మహిళల కోలాటం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ముఖ్యంగా సాయి నామస్మరణతో చేపట్టిన ఈ కోలాట కార్యక్రమం ఆలయానికి వచ్చిన ప్రతి ఒక్కరినీ పూర్తిస్థాయిలో కట్టిపడేసింది. అనంతరం కోలాటం వేసి మహిళలను ఆలయ ధర్మకర్తలు ప్రత్యేకంగా అభినందించారు.

## అంబేద్కర్ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి



**కావలి, జులై 3 ప్రభాతవార్త** డివిజన్ కేంద్రమైన కావలిలో అంబేద్కర్ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి అధికారులు సహకరించి చర్యలు చేపట్టాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి డిమాండ్ చేశారు. సోమవారం కావలి ఆర్డీవో కార్యాలయంలో జరిగిన స్పందనలో ఆర్డీవో శీనానాయక్‌ను దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో ఎస్.మల్లి దళిత నేతలతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కావలి డివిజన్‌లో దళిత, గిరిజనులు వివాహాలు,ఇతర కార్యక్రమాలు చేసుకోవడానికి కమ్యూనిటీ హాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పుడున్న కళ్యాణమండపాలలో లక్షల రూపాయల అద్దెలు కట్టాల్సి వస్తుందన్నారు. ఇంత భారాన్ని దళిత, గిరిజనులు మోయలేకపోతున్నారన్నారు. కావలి డివిజన్‌లో అంబేద్కర్ భవనం, కమ్యూనిటీ హాలు ఒక్కటి కూడా లేకుండా చేశారన్నారు. అన్ని డివిజన్ స్థాయిలలో వున్నప్పటికీ కావలిలో ఉద్దేశపూర్వకంగానే లేకుండా చేశారని దుయ్యబట్టారు. బోగోలు మండలంలోని చెంచులక్ష్మీపురం దగ్గర సర్వే నెం.461-1బిలో గ్రామకంఠ స్థలం వుందని తెలిపారు. ఆ స్థలం కేటాయిస్తే అంబేద్కర్ కమ్యూనిటీ హాలు నిర్మాణం, పేదల అన్నదానానిని అన్నసత్రం సొంత నిధులతో నిర్మించుకుంటామని తెలిపారు. మా యొక్క దళిత, గిరిజన విషయాలకు సంబంధించి స్థానిక శాసన సభ్యులు కానీ ఇతర ఏ నాయకుడు కూడా సహకారం అందించడం లేదన్నారు. గతంలో ముసునూరు ప్రాంతంలో ఎకరా భూమి సేకరించడం జరిగిందని తెలిపారు. ఆనాడు రిటైర్డ్ ఎమ్మార్వోల నుంచి దొంగ పట్టాలు సృష్టించి స్థానిక రెవెన్యూ అధికారుల సహకారంతో అధికార పార్టీ నేతలు మిలాఖత్ అయి ఆ స్థలాన్ని ఆక్రమించుకున్నారన్నారు. గతంలో పనిచేసిన తహశీల్దార్ల డూప్లికేట్ పట్టాలతో కావలి మందాటి చెరువు దగ్గర నుంచి మొత్తం బినామీలతో ఆక్రమించుకొని వ్యాపారాలు చేస్తున్నారన్నారు. ఇక్కడ కూడా అంబేద్కర్ భవనానికి తీసి పెట్టిన భూమికి దొంగ పట్టాలు సృష్టించి ఆక్రమించుకొని యథేచ్ఛగా అనుభవిస్తున్నారన్నారు. అధికార పార్టీ అండ వుంటే ఏదైనా చేయవచ్చునన్నారు. బడుగు వర్గాలైన దళిత,గిరిజనులకు అధికార పార్టీ అండ లేకపోవడంతో అంబేద్కర్ భవనాల నిర్మాణాలు జరగడం లేదని విమర్శించారు. చెంచులక్ష్మీపురం స్థలంలో అంబేద్కర్ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి స్థలం కేటాయించాలన్నారు. దళిత నేతలు కాకి ప్రసాద్, మొగిలి కల్లయ్య, ఎన్.మాల్యాద్రి, వై.జయరాజు, బోగిరి యోహాను తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 5న పాఠశాలల బంద్



**కావలి, జులై 3 ప్రభాతవార్త** రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 5వ తేది చేపడుతున్న పాఠశాలల బంద్‌ను విజయవంతం చేయాలని ఎబివిపి నెల్లూరు జిల్లా కన్వీనర్ మల్లవరపు అశోక్‌రెడ్డి పిలుపునిచ్చారు. కావలి పట్టణ రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో ఎబివిపి కావలి నగర శాఖ ఆధ్వర్యంలో సోమవారం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బంద్‌కు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఎబివిపి నెల్లూరు జిల్లా కన్వీనర్ మల్లవరపు అశోక్‌రెడ్డి మాట్లాడారు. జగన్ ప్రభుత్వం కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తుందని దుయ్యబట్టారు. ఎన్నికల ఫండ్ కోసం కార్పొరేట్ ఆగడాలకు అడ్డుకట్ట వేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు వున్న కబోదిలా వ్యవహరిస్తుందని ధ్వజమెత్తారు. జగన్ ప్రభుత్వం ప్రచార పగల్బాల ఆర్బాటం తప్ప పాఠశాల వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు. విద్యాశాఖ మంత్రి చేతులెత్తేశాడన్నారు. ప్రభుత్వ పాఠశాలలో వెంటనే మౌలిక సదుపాయాలు కల్పించి టీచర్ల నియామకాన్ని జరపాలని డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థ పట్ల రాష్ట్ర ప్రభుత్వ ఉదాసీనత, నిర్లక్ష్యాన్ని, అధిక ఫీజుల దోపిడీని నిరసిస్తూ 5వ తేది ఎబివిపి రాష్ట్ర వ్యాప్త పాఠశాలల బంద్‌కు పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. పాఠశాలల యాజమాన్యాలు, విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు బంద్‌కు సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎబివిపి కావలి బాగ్ కన్వీనర్ శెట్టిపల్లి త్రినాథ్, నగర సహాయ కార్యదర్శి హరీష్, మనువర్దన్, వినయ్‌కుమార్, విద్యార్థి నాయకులు సతీష్, వేణు పాల్గొని మాట్లాడారు.

